| యోహాను సువార్త 18వ అధ్యాయము | | John Chapter 18 |
|---|---|---|
| యేసు ఈ మాటలు చెప్పిన తన శిష్యులతో కూడ కెద్రోను వాగు దాటి పోయెను. అక్కడ ఒక తోట యుండెను, దానిలోనికి ఆయన తన శిష్యులతో కూడ వెళ్లెను. | 1 | When Jesus had spoken these words, he **went** forth with his disciples over the brook Cedron, where was a garden, into the which he entered, and his disciples. Matt 26:36 |
| యేసు తన శిష్యులతో పలుమారు అక్కడికి వెళ్లుచుండువాడు గనుక, ఆయనను అప్పగించు యూదాకును ఆ స్థలము తెలిసియుండెను. | 2 | And Judas also, which betrayed him, knew the place: for Jesus ofttimes resorted thither with his disciples. |
| కావున యూదా - సైనికులను, ప్రధాన యాజకులు పరిసయ్యులు పంపిన బంట్రౌతులను వెంటబెట్టుకొని, దివిటీలతోను, దీపములతోను ఆయుధములతోను అక్కడికి వచ్చెను. | 3 | **Judas** then, having received a band of men and officers from the chief priests and Pharisees, cometh thither with lanterns and torches and weaponsMatt 26:47, Mark 14:43, Luke 22:47, Acts 1:16 |
| యేసు తనకు సంభవింప బోవునవన్నియు ఎరిగినవాడై వారి యొద్దకు వెళ్లి - "మీరెవని వెదకుచున్నారు" అని వారిని అడిగెను. | 4 | Jesus therefore, knowing all things that should come upon him, went forth, and said unto them, ***Whom seek ye?*** |
| వారు - "నజరేయుడైన యేసును" అని ఆయనకు ఉత్తరమియ్యగా, యేసు - "ఆయనను నేనే" అని వారితో చెప్పెను ఆయనను అప్పగించిన యూదాయు వారి యొద్ద నిలిచుండెను. | 5 | They answered him, Jesus of Nazareth. Jesus saith unto them, ***I am he.*** And Judas also, which betrayed him, stood with them. |
| ఆయన - "నేనే ఆయనను" అని వారితో చెప్పగా, వారు వెనుకకు తగ్గి నేల మీద పడిరి. | 6 | As soon then as he had said unto them, I am he, they went backward, and fell to the ground. |
| మరల ఆయన - "మీరు ఎవనిని వెదకుచున్నారు" అని వారిని అడిగెను. అందుకు వారు - "నజరేయుడైన యేసును" అని చెప్పగా, | 7 | Then asked he them again, ***Whom seek ye?*** And they said, Jesus of Nazareth. |
| యేసు వారితో - "నేనే ఆయనను అని మీతో చెప్పితిని గనుక మీరు నన్ను వెదకుచున్న యెడల వీరిని పోనియ్యుడి" అని చెప్పెను. | 8 | Jesus answered, ***I have told you that I am he: if therefore ye seek me, let these go their way:*** |
| "నీవు నాకు అనుగ్రహించిన వారిలో ఒకనినైనను నేను పోగొట్టు కొనలేదు" అని ఆయన చెప్పిన మాట నెరవేరునట్లు ఈలాగు చెప్పెను. | 9 | That the saying might be fulfilled, which he spake, Of them which thou gavest me have I lost none. |
| సీమోను పేతురునొద్ద కత్తియుండినందున అతడు దాని దూసి, ప్రధానయాజకుని దాసుని కొట్టి అతని కుడిచెవి తెగ నరికెను. | 10 | Then **Simon Peter** having a sword drew it, and smote the high priest's servant, and cut off his right ear. The servant's name was Malchus. Matt 26:51 |
| ఆ దాసునిపేరు మల్కు. యేసు -"కత్తి ఒరలో ఉంచుము, తండ్రి నాకు అనుగ్రహించిన గిన్నెలోనిది నేను త్రాగకుందునా?" అని పేతురుతో అనెను. అంతట సైనికులును సహస్రాధిపతియు, | 11 | Then said Jesus unto Peter, ***Put up thy sword into the sheath: the cup which my Father hath given me, shall I not drink it?*** **Matt 20:22, Matt 26:39, Mark 14:36** |
| యూదుల బంట్రౌతులును యేసును పట్టుకొని ఆయనను బంధించి మొదట అన్నయొద్దకు ఆయనను తీసికొనిపోయిరి. | 12 | Then the band and the captain and officers of the Jews took Jesus, and bound him, |
| అతడు ఆ సంవత్సరము ప్రధానయాజకుడైన కయపకు మామ. | 13 | And led him away to Annas first; for he was father in law to Caiaphas, which was the high priest that same year. |
| కయప - ఒక మనుష్యుడు ప్రజల కొరకు చనిపోవుట ప్రయోజనకరమని యూదులకు ఆలోచన చెప్పినవాడు. సీమోను | 14 | Now Caiaphas was he, which gave counsel to the Jews, that it was expedient that one man should die for the people. |
| పేతురును మరియొక శిష్యుడును యేసు వెంబడి పోవుచుండిరి. ఆ శిష్యుడు ప్రధానయాజకునికి నెళవైనవాడు గనుక అతడు ప్రధానయాజకుని యింటి ముంగిటిలోనికి యేసుతో కూడ వెళ్లెను. | 15 | And Simon Peter followed Jesus, and so did another disciple: that disciple was known unto the high priest, and went in with Jesus into the palace of the high priest. |
| పేతురు ద్వారము నొద్ద బయట నిలుచుండెను గనుక ప్రధాన యాజకునికి నెళవైన ఆ శిష్యుడు బయటికి వచ్చి ద్వారపాలకురాలితో మాటలాడి పేతురును లోపలికి తోడుకొనిపోయెను. | 16 | But Peter stood at the door without. Then went out that other disciple, which was known unto the high priest, and spake unto her that kept the door, and brought in Peter. |
| ద్వారమునొద్ద కావలియున్న యొక చిన్నది పేతురుతో - "నీవును ఈ మనుష్యుని | 17 | Then saith the damsel that kept the door unto Peter, Art not thou also one of this man's disciples? He saith, I am |

| | | |
|---|---|---|
| శిష్యులతో ఒకడవు కావా?" అని చెప్పగా, అతడు – "కాను" అనెను. | | not. |
| అప్పుడు చలివేయుచున్నందున దాసులను బంట్రౌతులును మంటవేసి చలికాచుకొనుచు నిలుచుండగా పేతురును వారితో నిలువబడి చలి కాచుకొనుచుండెను. | 18 | And the servants and officers stood there, who had made a fire of coals; for it was cold: and they warmed themselves: and Peter stood with them, and warmed himself. |
| ప్రధానయాజకుడు ఆయన శిష్యులను గూర్చియు ఆయన బోధను గూర్చియు యేసును అడుగగా, యేసు – | 19 | The high priest then asked Jesus of his disciples, and of his doctrine. |
| "నేను బాహాటముగా లోకము ఎదుట మాటలాడితిని యూదులందరు కూడివచ్చు సమాజమందిరములలోను దేవాలయములోను ఎల్లప్పుడును బోధించితిని రహస్యముగా నేనేమియు మాటలాడలేదు. | 20 | Jesus answered him, ***I spake openly to the world; I ever taught in the synagogue, and in the temple, whither the Jews always resort; and in secret have I said nothing.*** |
| నీవు నన్ను అడుగనేల? నేను వారికేమి బోధించినది విన్న వారిని అడుగుము ఇదిగో నేను చెప్పినది వీరెరుగుదురు" అని అతనితో అనెను. | 21 | ***Why askest thou me? ask them which heard me, what I have said unto them: behold, they know what I said.*** |
| ఆయన ఈ మాటలు చెప్పినప్పుడు దగ్గర నిలిచియున్న బంట్రౌతులలో ఒకడు – "ప్రధాన యాజకునికి ఈలాగు ఉత్తర మిచ్చుచున్నావా?" అని చెప్పి యేసును అరచేతులతో కొట్టెను. అందుకు యేసు | 22 | And when he had thus spoken, one of the officers which stood by struck Jesus with the palm of his hand, saying, Answerest thou the high priest so? |
| – "నేను కాని మాట ఆడిన యెడల ఆ కాని మాట ఏదో చెప్పుము మంచిమాట ఆడిన యెడల నన్నేల కొట్టుచున్నావు" అనెను. | 23 | Jesus answered him, ***If I have spoken evil, bear witness of the evil: but if well, why smitest thou me?*** |
| అంతట అన్న, యేసును బంధింపబడియున్నట్టుగానే ప్రధానయాజకుడైన కయప యొద్దకు పంపెను. | 24 | Now Annas had sent him bound unto Caiaphas the high priest. |
| సీమోను పేతురు నిలువబడి చలి కాచుకొనుచుండగా వారతని చూచి – "నీవును ఆయన శిష్యులలో ఒకడవు కావా?" అని చెప్పగా, అతడు – "నేను కాను, నేనెరుగను" అనెను. పేతురు ఎవని చెవి తెగనరికెనో | 25 | And Simon Peter stood and warmed himself. They said therefore unto him, Art not thou also one of his disciples? He denied it, and said, I am not. |
| వాని బంధువును ప్రధాన యాజకుని దాసులలో ఒకడును – "నీవు తోటలో అతనితో కూడ ఉండగా నేను చూడలేదా?" అని చెప్పినందుకు, | 26 | One of the servants of the high priest, being his kinsman whose ear Peter cut off, saith, Did not I see thee in the garden with him? |
| పేతురు "నేనెరుగను" అని మరియొకసారి చెప్పెను వెంటనే కోడి కూసెను. | 27 | Peter then denied again: and immediately the cock crew. |
| వారు కయప యొద్ద నుండి అధికార మందిరమునకు యేసును తీసికొనిపోయిరి. అప్పుడు ఉదయమాయెను గనుక వారు మైలపడకుండ పస్కాను భుజింపవలెనని అధికార మందిరములోనికి వెళ్లలేదు. | 28 | Then **led** they Jesus from Caiaphas unto the hall of judgment: and it was early; and they themselves went not into the judgment hall, lest they should be defiled; but that they might eat the passover. Matt 27:2, Mark 15:1, Luke 23:1, Acts 3:13 |
| కావున పిలాతు బయట ఉన్నవారియొద్దకు వచ్చి – "ఈ మనుష్యుని మీద మీరు ఏ నేరము మోపుచున్నారు" అనెను. | 29 | Pilate then went out unto them, and said, What accusation bring ye against this man? |
| అందుకు వారు – "వీడు దుర్మార్గుడు కానియెడల వీనిని నీకు అప్పగించియుండము" అని అతనితో చెప్పిరి. | 30 | They answered and said unto him, If he were not a malefactor, we would not have delivered him up unto thee. |
| పిలాతు – "మీరతని తీసికొనిపోయి మీ ధర్మశాస్త్రముచొప్పున అతనికి తీర్పు తీర్చుడి" అనగా, యూదులు – "ఎవనికిని మరణశిక్ష విధించుటకు మాకు అధికారములేదు" | 31 | Then said Pilate unto them, Take ye him, and judge him according to your law. The Jews therefore said unto him, It is not lawful for us to put any man to death: |
| అని అతనితో చెప్పిరి. అందువలన యేసు తాను ఎట్టి మరణము పొందుబోవునో దానిని సూచించి చెప్పిన మాట నెరవేరెను. | 32 | That the saying of Jesus might be fulfilled, which he spake, signifying what death he should die. |
| పిలాతు తిరిగి అధికారమందిరములో ప్రవేశించి యేసును పిలిపించి – "యూదుల రాజవు నీవేనా?" అని ఆయన నడుగగా, | 33 | Then **Pilate** entered into the judgment hall again, and called Jesus, and said unto him, Art thou the King of the Jews? Matt 27:11, Mark 15:2, Luke 23:3, 1st Tim 6:13 |
| యేసు – "నీ అంతట నీవే ఈ మాట అనుచున్నావా? లేక ఇతరులు నీతో నన్ను గూర్చి ఇది చెప్పిరా?" అని అడిగెను. | 34 | Jesus answered him, ***Sayest thou this thing of thyself, or did others tell it thee of me?*** |
| అందుకు పిలాతు – "నేను యూదుడనా ఏమి? నీ స్వజనమును ప్రధాన | 35 | Pilate answered, Am I a Jew? Thine own nation and the |

| | | |
|---|---|---|
| యాజకులును నిన్ను నాకు అప్పగించిరి గదా? నీవేమి చేసితివి" అని అడుగగా, | | chief priests have delivered thee unto me: what hast thou done? |
| యేసు – "నా రాజ్యము ఇహసంబంధమైనదికాదు. నా రాజ్యము ఈ లోక సబంధమైనదైతే నేను యూదులకు అప్పగింపబడకుండునట్లు నా సేవకులు పోరాడుదురు గాని నా రాజ్యము ఇహసంబంధమైనది కాదు" అనెను. | 36 | Jesus answered, ***My kingdom is not of this world: if my kingdom were of this world, then would my servants fight, that I should not be delivered to the Jews: but now is my kingdom not from hence.*** |
| అందుకు పిలాతు – "నీవు రాజువా?" అని ఆయనను అడుగగా, యేసు – "నీవన్నట్టు నేను రాజునే సత్యమును గూర్చి సాక్ష్యమిచ్చుటకు నేను పుట్టితిని ఇందు నిమిత్తమే ఈ లోకమునకు వచ్చితిని? సత్యసంబంధియైన ప్రతివాడును నా మాట వినును" అనెను. | 37 | Pilate therefore said unto him, Art thou a king then? Jesus answered, ***Thou sayest that I am a king. To this end was I born, and for this cause came I into the world, that I should bear witness unto the truth. Every one that is of the truth heareth my voice.*** |
| అందుకు పిలాతు – "సత్యమనగా ఏమిటి?" అని ఆయనతో చెప్పెను. అతడు ఈ మాట చెప్పి బయటనున్న యూదుల యొద్దకు తిరిగి వెళ్లి – "అతనియందు ఏ దోషమును నాకు కనబడలేదు. | 38 | Pilate saith unto him, What is truth? And when he had said this, he went out again unto the Jews, and saith unto them, I find in him no fault at all. |
| అయినను పస్కాపండుగలో నేనొకని మీకు విడుదల చేయు వాడుక కలదు గదా నేను యూదుల రాజును విడుదల చేయుట మీ కిష్టమా?" అని వారి నడిగెను. | 39 | But ye have a custom, that I should **release** unto you one at the passover: will ye therefore that I release unto you the King of the Jews? Matt 27:15, Mark 15:6, Luke 23:17 |
| అయితే వారు – "వీనిని వద్దు, బరబ్బను విడుదల చేయుము" అని కేకలువేసిరి. ఈ బరబ్బ బందిపోటు దొంగ. | 40 | Then cried they all again, saying, Not this man, **but** Barabbas. Now Barabbas was a robber. Matt 27:20, Mark 15:11, Luke 23:18, Acts 3:14 |